

అప్పుడే భోజనంచేసివచ్చి, అలా కుర్చీలో కూర్చొన్నాను. నాలాగేనా ప్రక్కన పేముకుర్చీలలో కొంత మంది కూర్చొని వున్నారు. అక్కడక్కడా ఆడవాళ్ళు తిరుగుతున్నారు. శిరస్సుకు శ్వేతవస్త్రాన్ని ముసుగ్గా ధరించి ఆ దేవేంద్రుని ఐరావతమేమోననే భ్రమ కలిగిస్తూ, పందిట్లో ఒకామె తచ్చాడుతున్నది.

ఆమె ఎవరోకాదు. సాక్షాత్తూ మా మేనత్త. అలా తచ్చాడుతున్న ఆమెచూపు నామీద పడింది. మందగమనంతో నా వైపుకు వచ్చి, "ఒరేయ్! శేషూ!" అని పిలిచింది.

నే నా పిలుపును ముందే ఊహించివున్నా, ఒక్కసారి తృళ్ళిపడ్డాను. ఎలాగో తమాయించుకొని

"ఏమిటత్తయ్యా" అని అడిగాను.

"నీకు సైకిలుంది కదట్రా" అంది.

"సైకిలు విడిదింట్లో పెట్టానత్తయ్యా" అన్నాను.

"సైకిలు వేసికొనివెళ్ళి, మురళి ఎక్కడున్నాడో

55-వ పేజీ చూడండి

## నవ్వు

7 వ పేజీ తరువాయి

చూసి తీసుకురారా."

"ఎక్కడో ఉండటమేమిటి అత్తయ్యా! ఇక్కడ లేడా?"

"అదికదా చెప్తూంట. ప్రొద్దుట్నుంచీ కనపడ్డం లేదు ఇల్లంతా వెదికాను."

"అయితే తప్పిపోయాడన్నమాట."

"అ ..వును నురా.. నాయనా..తొందరగా వెళ్ళరా' అంటూ కన్నీళ్ళు తుడుచుకోసాగింది. మరల "రాత్రి పన్రెండు గంటలబండికి వచ్చాము. పాపం వాడు అలాగే నిద్రా, నిప్పులూ లేకుండా వచ్చాడురా. జనం తెగ క్రిక్కిరిసివున్నారు. పాపం పిచ్చికుంక! ఇంకా విలబడే వున్నావేంరా. వెళ్ళు" అంది.

ఆమె స్వరం చాలా చిన్నది కావటంవల్ల అక్కడ ఉన్న మా బంధువర్గంలోని అందరి చెవినా బడింది. వాళ్ళలో కొంతమంది నన్ను అడిగి మరల విషయాన్ని విపులంగా తెలిసికొన్నారు. ఇంకా కొంతమంది కూడ వెదుకటానికి సిద్ధమయ్యారు. నడిచి వెదుకటానికి ఈ మహానగరంలో వీలుకాదు కనుక అందరం దుస్తులు వేసుకొని విడిదికివెళ్ళి, అక్కడవున్న సైకిళ్ళు తీసికొని బయలుదేరాము.

నేను వాళ్ళకు ఆ పిల్లవాణ్ణిగురించిన ఎత్తు, మొదలైన వివరాలను విపులంగా చెప్పాను. ఏరకం చొక్కా వేసుకున్నాడో, ఇత్యాది వివరాలు నాకు కూడ తెలియనందున వారికి చెప్పలేకపోయాను.

తర్వాత తలా ఒకదోవన బయలుదేరాము. నేను ముందు పోలీసు స్టేషనుకువెళ్ళి రిపోర్టు ఇచ్చాను. వాళ్ళు కూడా వివరాలలో దుస్తులను గూర్చి అడిగారు. నేను తెలియదన్నాను. "దుస్తులను గూర్చిన వివరాలు తెలిస్తేగాని, మేము త్వరగా కనుక్కోటానికి వీలుండదండీ" అన్నాడు కాన్‌స్టేబిల్.

"సరే. అయితేవెళ్ళి కనుక్కొనివస్తానండీ" అని మరలా ఇంటికి వెళ్ళాను.

అక్కడ ఒక చిన్నగుంపుగా జనం వున్నారు. ఏమిటా అని చూచేసరికి ఆ గుంపుమధ్యన యోగ విష్ఠలో కూర్చొన్న బుద్ధునివలే ప్రకాశిస్తూ, అత్తయ్య కనపడింది. నే నెలాగో మనుష్యుల్ని తోసుకుంటూ, అత్తయ్యముందుకువెళ్ళి "మరళి ఎట్లాంటి గుడ్డలు వేసుకున్నాడత్తయ్యా" అని పెద్దగా అడిగాను

"ఓరి!.... .దానికోసం మళ్ళీ వచ్చావా!" అంటూ హుంకరించి, "మన పిల్లవాడెట్లాంటి గుడ్డలు వేసుకున్నా, అంతపోల్చుకోలేకపోతావా?" అంది.

"నాక్కాదత్తయ్యా పోలీసులకు చెప్పాలి" అన్నాను.

"పోలీసులకు చెప్పడ మేమిటి రోయ్!"

"వాళ్ళకుచెప్తే కనపడంగానే తీసుకొచ్చి మన ఇంట్లో వదిలేస్తారు" అన్నాను.

"మామిడిచిగురు రంగులాగు, పచ్చచొక్కా తొడుక్కున్నాడురా."

"ఆకుపచ్చా?—పసుపుపచ్చా?"

"పచ్చరా....బంగారప్పచ్చ."

"...................... ...."

"ఒరేయ్! పోలీసులకు చెప్పొంగదా అని మీరు


ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రకటనలు మీ వ్యాపారాభివృద్ధికి తోడ్పడుతాయి. వివరాలకు: ఎడ్వర్‌టయిజ్‌మెంట్ మేనేజర్‌కి వ్రాయండి.

శ్రీబాలాంజనేయ ప్రశ్న

సంతానము, రోగములు, గ్రహబాధలు, వివాహం, పారిపోయిన పశువులు, మనుష్యులయొక్క ఆచూకీ, దొంగిలించిన సొమ్ము, వీడిపోయినభార్య మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలను. రూ 2 ఎం.ఓ. చేయండి. నెలలవారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము రూ 2. పూర్తి పేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును.

హనుమాన్ జ్యోతిషాలయము, 10వ లైను, అరండల్ పేట, గుంటూరు2.




జామ్-బక్
శమనపర్చి మాన్పును !

మీరు జామ్-బక్‌ను వాడితే తరువాత మంట పెట్టదు, ఎందుకనగా, దానిలో ఎన్నబడిన మూలికా అంటువిరోధక ఓషధులు గలవు. చర్మవాపులకు, తెగిన దెబ్బలు నొప్పులకు, లోక ప్రసిద్ధమైన జామ్-బక్‌ను వాడండి. అయింట్‌మెంటు జామ్-బక్‌తో మీకు తక్షణ శమనము గలుగును. దీనిలో జంతు క్రొవ్వులు మూనెలు లేవని గ్యారంటీ చేయబడినది.

Zam-Buk

జామ్-బక్
మూలికా బామ్



ఇవి మందుల వ్యాపారు లందరివద్దను దొరుకును.
వి.ఇ. పుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి.

సోల్ ఏజంట్లు : దాదా & కంపెనీ, 88, సైనప్పనాయక వీధి, మద్రాసు-8.

'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో ప్రచురణకు ఇండియన్ ఇంక్‌తో వేసిన కార్టూనులు మాత్రమే పంపాలి. సాధారణంగా 4" × 2", 4" × 4" చిత్రాలు పత్రికలో పడుతూ ఉంటాయి.




తయారు చేయువారు :
ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్
విజయవాడ-3

AGENTS FOR ANDHRA
ఆక్మి ట్రేడ్ ఏజన్సీస్
విజయవాడ-1.

## నవ్వు

వెదుక్కుండా ఊరుకోకండి."

"ఎందుకూరుకొంటాం అత్తయ్యా" అన్నాను.

"అసలే వాళ్ళమ్మ తీసికెళ్ళద్దంది. పట్టుబట్టి తీసికొచ్చానులా, నాయనా" అంటూ గుడ్ల నీరు క్రుక్కుకుంది. అట్నుంచి అలాగే గుంపులోనుంచి బయటపడి సైకిలుమీద పోలీస్ స్టేషను కెళ్ళాను. నేను వెళ్లేసరికి పోలీసులు ఒక పిల్లవాణ్ని పట్టుకుని వున్నారు. వాడు అచ్చం మా మురళి పోలికగానే వున్నాడు గాని, మామిడి చిగురులాగు, బంగారప్పచ్చ చొక్కా మాత్రం లేవు. నన్ను చూడగానే వాళ్ళు "ఈ అబ్బాయేనా అండీ" అని అడిగారు. "కాద"ని చెప్పాను. ఆ అబ్బాయి "అమ్మదగ్గర కెళ్ళాలి.....లి....." అని ఏడుస్తున్నాడు.

కానిస్టేబుల్‌కి "మామి....." అని, వాటి కొలు క్కొని రెడ్డిష్ బ్రౌన్ లాగు, ఎల్లోషర్టు" అని చెప్పి, అడ్రస్ గూడా చెప్పి మళ్ళా సైకి లేసుకుని బయల్దేరాను.

....చేతివాచీ చూచుకొనేసరికి రెండు ముళ్ళూ ఇంచుమించు 180 డిగ్రీలు కోణం చేస్తూ, 11—30 కావస్తుందని తెలుపుతున్నయ్. అసలే ఎండలకాలం. అందులో హైదరాబాద్ .... రోడ్ల సంగతి వేరే చెప్పనక్కర్లేదు. ఆ రోడ్లమీద కాలి నడకన (చెప్పులు కూడ లేకుండా) పోయేట్లయితే నిప్పు కణికలమీద నడిచినంత ఆనందాన్ననుభవించ వచ్చు. సూర్యుడు తీక్షణంగా నావైపే చూస్తున్నాడు....అలా ఆలోచిస్తుండేసరికి సుల్తాన్ బజార్ చౌరస్తా వచ్చేసింది. నేరుగాపోతే వన్ వే ట్రాఫిక్ కాబట్టి పోలీసు వాడెవడన్నా పట్టుకుంటాడేమోనని ఎడంవైపుకు త్రిప్పిపోసాగాను. అక్కడ కొంతమంది చిన్నపిల్లలు నుంచొని వుండటం నా కంటబడింది. అందులో ఒకడికి నిజంగానే మామిడి చిగురు రంగు లాగు, పచ్చచొక్కా ఉన్నాయి. హిమాయత్ నగర్ ఇక్కడేగదా, అక్కడ్నుంచి క్రాస్‌చేసి సుల్తాన్ బజార్ లోనుంచి వచ్చిఉంటాడు వెధవ. నా దుంప తెంచ టానికి అని అనుకొని సైకిలుదిగి నడిపించుకుంటూ వెళ్ళి, ఆ గోడలవైపు ఎగా దిగా చూస్తున్నవాడి చేయి గట్టిగా పట్టుకొన్నాను. వాడు నావైపు తిరిగి

"క్యోం, మేరా హాత్ పకడా (ఎందుకు నా చేయి పట్టుకుంటావు) అని ఉర్దూలో అన్నాడు.

వాడి మొహం చూడగానే మావాడు కాదని గుర్తుపట్టి వెంటనే వాడి చేయి వదిలేసి సైకి లెక్కి వేగంగా రెసిడెన్సీ రోడ్డుగుండా వెళ్ళబోయి పోలీసు చేతిలోనున్న 'స్టాప్' బోర్డుచూసి, పక్కకు తిప్పి పుత్లీ బావుడీవైపువెళ్ళి, అక్కడ్నుంచి జాంబాగ్ రోడ్‌గుండా మొజాంజాహిమార్కెట్ మీదుగా


# తెలుగు పత్రికలన్నిటిలో 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' సర్క్యులేషన్ అధికమైనది

## నాకాస్

నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడ నవసరంలేదు. ఈ వ్యాధి నిర్మూలనకుగాను 30 సం॥ల పరిశోధనా ఫలితముగా లభ్య పరచుకొనబడి, పరమహంస క్రియలగు మూలికలతో తయారైన ఆయుర్వేదౌషధం. ఎంత ముండి వ్యాధికైనను తక్షణమే బాధ నివారింపజేయుటయే గాక కొంతకాలము సేవించిన తిరిగి చూపట్టదు.

8 ఔ॥ రు. 3-75. పోస్టేజి ప్రత్యేకం.

ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2.

పండిత డి. గోపాలాచార్యులవారి

## బ్రాహ్మ్యామృతం


ఆరోగ్యానికి బలానికి

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్ మదరాసు-17




కుటుంబం అంతటికీ ఉపకరించే సముచితమైన సబ్బు

## మార్గో సబ్బు



అతి సౌజన్యంగా, రమ్యమైన వాసనలీనే ఈ సబ్బు స్త్రీలకు, పిల్లలకు అతి మృదువుగా వుండే చర్మాన్ని పరిపోషించడంలో సాటిలేనిది. శుద్ధిచేసిన వేపనూనెతో తయారుచేసి, సుగంధ పరిమళాలతో మేళవించబడిన ఈ సబ్బు చర్మవ్యాధు లన్నింటినీ నివారించి, శరీరానికి వన్నె తేవడంలో ప్రసిద్ధికెక్కినది.

CMC 17 TB

ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29

దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు-1.

# నవ్వు

వెళ్తున్నాను. రెండురోజుల క్రితమే కొన్న కూలింగ్ గ్లాసెస్ కోసరం జేబులో చేయిపెట్టబోయి, అవి రూములో వున్నయ్యనే సంగతి జ్ఞప్తికివచ్చి పూరుకున్నాను. కూలింగ్ గ్లాసెస్ దగ్గర లేవనే సంగతి రూఢి చేసికొనేసరికి ఎండ తీవ్రత మరీ ఎక్కువైపోయినట్లు తోచింది.

నా ఖర్మకాకపోతే, తెలుగు రికార్డులు వింటూనో, పడక కుర్చీలో వారపత్రిక పట్టుకొని కునుకుపాట్లు పడుతూనో కూర్చునో వుండవలసినవాణ్ణి ఈ ఎండలో బజార్లవెంబడి తిరగటమేమిటి... నానో ఈపాటికి గోపీ మామగారితో స్టేషనుకు బయలు దేరబోతూండేవాణ్ణేమో!

గోపీ అదృష్టవంతుడు. మామగారు రిటైర్డ్ జడ్జీ వరంధామయ్యగారు బోలెడంత ఆస్తి. ఇద్దరో, ముగ్గురో ఆడపిల్లలు. అంటే మనవాడి కాయిన ఆస్తిలో మూడోవంతు వస్తుందన్నమాట. వాడు పెళ్ళిచూపులకని హైదరాబాద్‌కు వచ్చేటప్పుడు ముందుగానే నాకు కూడ ఉత్తరం వ్రాశాడు. నేను స్టేషను కెళ్ళాను. అదే సమయానికి వాళ్ళ మామగారు గూడ వచ్చారు. వాడూ, వాళ్ళనాన్నా, అమ్మా సెకండ్‌క్లాసు కంపార్ట్‌మెంట్‌లోనుంచి దిగారు కుశలప్రశ్నలయాక వారితోపాటే నేనూ కారులో వెళ్ళాను. మామూలుగా పెళ్ళి చూపు లయాయి. అన్ని విషయాలూ మాట్లాడుకున్నారు వరంధామయ్యగారు నేను కూడ ఇక్కడ ఏ. జి ఆఫీసులో యు డి. సి గా వర్కు చేస్తున్నట్లు తెలిసి కొని సంతోషించారు మా రూము అడ్రస్ అదీ గూడ అడిగి, అప్పుడప్పుడూ వస్తూండమని చెప్పారు వారి దొక విధమైన మనస్తత్వం. చిన్న వాళ్ళలో చిన్నవారిలాగా, పెద్దవాళ్ళలో పెద్దవారిలాగా ప్రవర్తిస్తారు. గోపీ "ఒరేయ్, మీ రూము చూద్దాం పద" అన్నాడు. వాళ్ళనాన్న "ఏమిరా! పెళ్ళి చూపులకనివచ్చి వూరంతా తిరుగుతావా?" అన్నారు మందలిస్తూ. "అయిపోయాయికద. నాన్నా! వాళ్ళ రూము చూచొస్తాను" అన్నాడు.

వాడికీ, నాకూవున్న సన్నిహితత్వం అలాంటిది మా కిద్దరికీ మధ్యనవున్న బంధుత్వంకంటే స్నేహమే ఎక్కువ. వాడూ, నేనూ ఇంటర్మీడియేటూ, బి. ఏ గుంటూరులో ఒకే రూములోవుండి చదువుకున్నాము మా బంధుత్వం కూడ అంత గూరవమైనదేమీకాదు. మా పెదనాన్న భార్యకు వాడు చెల్లెలు కొడుకౌతాడు

......సరే......వాడు మరురోజు మధ్యాహ్నం బండిలో వూరి కెళ్ళాడు. తర్వాత ఒకరోజు సాయంత్రం నేను ఆఫీసునుంచి రూముకొచ్చి, మొహం కడుక్కుంటుండేసరికి రూములోకి ఎవరో వస్తున్నట్లు బూట్లచప్పుడు వినిపించింది. త్వరగా ముఖం తుడుచుకొని, ముందు గదిలోకొచ్చాను. వరంధామయ్యగారు......మేము కుర్చీమీదవున్న దినపత్రిక తీసి, కూర్చోమని చెప్పాము. వారు "ఫర్వాలేదు




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ పరిష్కార దర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ పరిష్కార చిరునామా యున్ను వెంటనే వ్రాసి పంపండి.


జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మూపవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న రోజుల శాంతి చేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (W. P.) JULLUNDUR CITY.

# కుటుంబము అంతకీ...

కాల్గేట్ ఆల్-పర్‌పస్ టాల్కులో వింతైన పుష్పముల చాలసేపు ఉండే పరిమళము లభిస్తుంది






నొదుపు మరియు పేరుగాంచిన కాల్గేట్ నాణ్యత....

స్నానానంతరము, దుస్తులు ధరించే ముందు మరియు వీధిలోకి వెళ్లునపుడు, కాల్గేట్ టాల్కును మీ ఒళ్లంతా జల్లుకోండి....

మృదువైన మరియు సౌమ్యమైన యీ పౌడరు పాపాయి లేత చర్మమునకు దివ్యమైనది.

# కాల్గేట్

ఆల్-పర్‌పస్ టాల్క్

లేవోయ్"అంటూ కూర్చోని నాకొక వెడ్డింగ్‌కార్డు ఇచ్చి "నెక్స్ట్ మంత్ ఫిఫ్టీన్త్ నేనోయ్ మీ గోపీ మ్యారేజీ. నీవు నాలుగురోజులు ముందునుంచే మనింట్లో వుండి గోపీపెళ్లి జరిపించాలోయ్ అన్నారు" నేను జరిపించేదేముందండీ. "అలాగే వస్తాను" అన్నాను చిరునవ్వు నవ్వుతూ.

"..." "మీరు చాలా శ్రమ తీసికొనివచ్చారే ఇంతదూరం" అన్నాను. "శ్రమేముంది లేవోయ్" అంటూ కుర్చీలోంచి లేచారు. నేనుకూడ వారి కారు కదిలిం తర్వాత రూములోకొచ్చాను.

మరురోజునే గోపీ దగ్గర్నుంచి కూడ వెడ్డింగ్ కార్డు, దాంతోపాటు ఒక ఉత్తరమూ వచ్చాయి.

నేను ఫిఫ్టీన్త్‌నుంచీ నాలుగురోజులు సెలవుపెట్టి ఫోర్టీన్త్, అంటే నిన్న సాయంత్రమే వాళ్ళింటికి చేరుకున్నాను. కల్యాణమండపానికి వైరింగ్, మొద లైన పనులు దగ్గరుండి చేయించాను. ఇవ్వాళ రాత్రి మూడున్నరగంటలకు ముహూర్తం. గోపీ వాళ్ళు మధ్యాహ్నం రెండున్నర ట్రయిన్‌లో వస్తారు. అని ఆలోచించుకుంటుండేసరికి పబ్లిక్ గార్డెన్స్ వచ్చింది నేరుగా లోపలికివెళ్ళి, ఆ పిల్లవెధవ ఇందులో దూరలేదుకదా అని అనుమానంతో అక్కడక్కడా వెదికాను. నేను కూడ పది నిమిషాలు చెట్లక్రింద విశ్రాంతి తీసుకొని, మరల బయల్దేరాను. మా రూము అక్కడికి దగ్గరే కావటంవల్ల రూముకువెళ్ళి కూలింగ్ గ్లాసెస్ తెచ్చుకొందామనిపించింది అందు వల్ల సైకిలును రూముదారి పట్టించి రూము తలుపుతాళంతీసి అలమరాలోనున్న కూలింగ్ గ్లాసెస్ తీసికొని, బయటికి వచ్చాను. తాళంవేసి రూము దగ్గర్నుంచీ కూలింగ్‌గ్లాసెస్ పెట్టుకొని బయ ల్దేరాను. కాసేపటికి సూర్యుడి తీక్షణత క్రమంగా తగ్గిపోతున్నట్లనిపించింది. "ఆహా! కూలింగ్ గ్లాసెస్ ఎంత మహిమగలవి" అనుకుంటూ, సైకిలుమీద హుషారుగా పోతున్నాను. ఇంతలో ఫుట్‌పాత్ మీదుగా మా మురళిలాగే దొబ్బుగా, పొట్టిగావున్న ఎనిమిదేండ్ల కుర్రవాడు (మామురళి వయస్సు కూడ ఎనిమిదేండ్లే) నెళుతూండటం నాకంట పడింది. కాని, వాడిలాగు మామిడి చిగురో, చింత చిగురో, షర్టు బంగారప్పచ్చో, ఆకుపచ్చో కూలింగ్ గ్లాసెస్‌వల్ల తెలియటంలేదు. ఆ కుర్రవాణ్ణిదాటి, అప్పటికే చాలా దూరం వచ్చేశాను. ఇంక ఆలస్యం చేస్తే లాభంలేదని మెల్లగా బ్రేక్ వేస్తూ, కూలింగ్ గ్లాసెస్‌తీసి జేబులో పెట్టుకున్నాను. ఆకాశమంతా మబ్బు పట్టివున్నది వాతావరణం కూడ చల్లగా వున్నది. నేను ఇందాకట్నుంచీ కూలింగ్‌గ్లాసెస్ ప్రభావాన్ని మెచ్చుకోటం పొరపా


# చవనామృతము

అందరూ వాడదగిన టానిక్కు




## బాలరక్ష

పిల్లల ఆరోగ్యమునకు

కోరువారికి సూచీ పత్రములు పంపుదుము.

స్టాకిస్టులు కావలెను:

లక్ష్మీనారాయణ కంపెనీ,

కాకినాడ







## తుషార్ వంటింట్లో వుంటే ఇంట్లో అంతా ఆరోగ్యమే

తన కుటుంబంలోనివారి ఆరోగ్యం వారు తినే ఆహారం పై ఎక్కువగా ఆధారపడ్తుందని వివేకి అయిన ప్రతి తల్లికి తెలుసు. వంట చేయుటకు సరైనది తుషార్ — ఏ, డి, విటమినులతో ప్రశిద్ధి కెక్కిన వనస్పతి అని కూడా ఆమెకు తెలుసు.






# తుషార్

ఏ, డి, విటమినులుగల వనస్పతి

తుంగభద్ర ఇండస్ట్రీస్ లి., కర్నూలు

ASP/TI-8

ప్రతివారం ఆంధ్రదేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.


స్థాపితం 1920
రెడ్డి అండ్ కో., (రిజిస్టర్డు)
గోపాలపురం, తూ గో జిల్లా
కుష్ఠు బొల్లి మేహపాడ వగైరా చర్మ సుఖ వ్యాధులకు ప్రత్యేక చికిత్స.
శాస్త్రీయ
ఆయుర్వేద ఔషధములు లభించును
→ కేటలాగు సలహా ఉచితము.

RATNAM'S N-OIL
(పైపూతకుమాత్రమే)
అంగవర్ధనము ఒకటిరెండు నెలలలో కలుగును. చిన్న దినములో తిరిగి యధాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇంగ్లీషు స్పెషల్ రకం అర్జంటుగు కావలసినవారికి రూ. 25-0-0 లు.
డాక్టర్ రత్నం సన్స్, (Estd 1904
ముల్క పేటబిల్డింగ్స్ అజంపూరా మార్గం దగ్గర, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

ఆంధ్రా కాఫీ రకములు
గోల్డెన్ బ్లెండు — హోటల్సు బ్లెండు
పాప్యులర్ బ్లెండు — రెడ్ లేబుల్ కాఫీ

ప్రశస్తమైన కాఫీ పొడరు

అద్భుతమైన రుచికి, సువాసనకు, ఆంధ్రా కాఫీ పౌడరు.




ఆంధ్రా కాఫీ యిండస్ట్రీ.
హెడ్డాఫీసు :- గుంటూరు - 2.
బ్రాంచీలు:- పట్నంబజారు, బ్రాడీపేట (గుంటూరు)
బాపట్ల, సత్తెనపల్లి, నరసరావుపేట & హైదరాబాద్-20.


# నవ్య

టవి గ్రహించి సైకిల్‌ను వెనక్కుతిప్పి కొంత దూరం వెళ్ళాను. దూరంనుంచే ఆ పిల్లవాడు బులుగులాగు, తెల్లచొక్కా వేసికొన్నాడని పసిగట్టి మరలా వెనక్కు తిరిగాను. ఇక కూలింగ్‌గ్లాసెస్ పెట్టుకొంటే దోవ కూడ కనపడేటట్లు లేదని, జేబులోవేవుంచి, సైకలెక్కి బయలుదేరాను.

... కొంతదూరం అట్నా అట్నా తిరిగి హోటల్ ప్యాలస్‌లో ఒకకప్పు కాఫీ సేవిస్తుండేసరికి... ఆ మిగతావాళ్ళు నా కెక్కడా కనపడలేదుకదా వాళ్ళలో ఎవరికయినా మురళి కనపడితే తీసికొనివెళ్ళి యిల్లు చేర్చారేమో' అనే అనుమానం వచ్చింది. అనుమానం పెనుభూతం అంటారు గనుక వెంటనే బయలుదేరి ఇంటికెళ్ళాను.

నేను వెళ్ళేసరికి మురళి కనపడలేదుగాని, వాళ్ళలో కొంతమందిమాత్రం కాఫీ, టిఫిన్ సేవించారు కాబోలు. చార్మినార్, హైకోర్ట్ మొదలైన వాటినిగురించి కబుర్లు చెప్పుకుంటున్నారు.

మా అత్తయ్య మరీ శోకమూర్తిఐపోయి, ఆర్త శబ్దంతో దుఃఖిస్తోంది. కళ్ళు ఎర్రగా వున్నాయి. నన్ను చూడగానే సంగతి గ్రహించి, ఎక్కడా కనబళ్ళేదురా శేషూ! ఇంకెక్కడి పిల్లవాడురా" అంటూ శోకాలుపెట్ట నారంభించింది.

"ఫర్వాలేదులే అత్తయ్యా. పోలీసులు వెదికి తీసుకొస్తారులే" అంటూ, ఆమెను ఓదారుస్తూ ఉండగా, టిఫిన్ తీసికోమని లోపల్నుంచి ఆహ్వానం వచ్చింది. వెళ్ళి, టిఫిన్, కాఫీ తీసుకొనివచ్చి మళ్ళీ ఆమెను ఓదారుస్తూ, నేను ఎన్నోచోట్ల తిరిగి ఎంతో బాధపడ్డట్లు వున్నవీ, లేనివీ కల్పించిచెప్ప సాగాను. ఇంతలో ఎక్కడనుంచో ఏడుపు వినిపించింది.

"ఒరేయ్! అది మురళీ ఏడుపులాగావేవుందిరా, ఎక్కడ్నుంచోచూడు" అంది అత్తయ్య కళ్ళు తుడుచుకొని లేవబోతూ. సరేనని నేనూ లేచిచూచాను.

"మిద్దెమీదకుపోయే మెట్లక్రిందనుంచి వినవస్తుంది. దానికడ్డంగా ఏవో బస్తాలు (వరిపొట్టు బస్తాలలాగా వున్నాయి) వేసివున్నాయి. సన్నటి త్రోవ మాత్రం వుంది. అత్తయ్య గబగబా ఆ త్రోవలో, గుండా లోపలికి వెళ్ళపోబోయి, పోలేనని గ్రహించి గాబోలు, పక్కకు తొలగి నన్ను వెళ్ళిచూడమంది.

నేను మెల్లగా ఆ సందులోనుంచి లోపలికిపోయి, పరీక్షగా చూచాను అక్కడవున్న ఒక పాతపరుపు మీద మురళి ఏడుస్తూ కూర్చొనివున్నాడు.

"ఏరా! ఇక్కడ కూర్చొని ఏడుస్తున్నావెందుకూ! ఇటురారా" అన్నాను.

"నేను ఇక్కడ పడుకొని నిద్రపోతూంటే చీమకుట్టిందీ......దీ......" అంటూ వెలుపలికి

వచ్చాడు. అత్తయ్య సంతోషంతో వాడిని కావిలించు కొని ఎత్తి ముద్దాడింది. నావైపు తిరిగి, "ఏరా! శేషూ! పిల్లవాడిక్కడవుంటే చూడకుండా వూరంతా తిరిగానంటావేంరా" అంది.

"ఇంటోలేడని నువ్వే చెప్పావుకదత్తయ్యా!"

"నేనా కాస్త శరీరభారం కలమనిషిని. నాలుగు మూలలా, తిరిగి ఎక్కడ వెదుకగలను చెప్పు. నువ్వు ముందు వెదికి తర్వాతగదట్రా బయటికి వెళ్ళేది" అంది.

నాకు ఆమె మాటలు గోరుచుట్టుపై రోకటి పోటులాగా అనిపించాయ్. ఇంతలో నా చెవుల కెవ రిదో నవ్వు వినిపించింది. పక్కకుతిరిగి చూతునుగదా కాబోయే మా శ్రీమతి (అంటే ముహూర్తంతప్ప మిగతా నిర్ణయాలన్నీ జరిగిపోయాయిలెండి) వాళ్ళనాన్న రెండవకూతురికి కూడ చూచి రెండు పెళ్ళిళ్ళూ ఒకేసారి చేయాలనుకుంటున్నాడు అప్పుడే సబ్బుతో ముఖం కడుక్కొనివచ్చినట్లుంది. మా మాట లెంత సేపట్నుంచి వింటుందోనని నా కొక విధమైన భయంవేసి పక్కకుతిరిగి చూచాను. ఎండలో తిరిగి తిరిగి వచ్చిన నా జిడ్డు మొహంచూచి కాబోలు మరొకసారి నవ్వి, లోపలికి వెళ్ళిపోయింది. ఆ నవ్వు......నన్ను మా అత్తయ్య మాటలకంటే ఎక్కువగా బాధ పెట్టింది.

ఇంతలో మా గోపీ మామగారొచ్చి, "ఏమోయ్! శేషూ! ఇంకా ఇక్కడే వున్నావేం. స్టేషన్‌కి రాలేదు. బండిలేటయింది. మీ నాన్నగారు కూడ వచ్చారు. గోపీ వాళ్ళందరూ వచ్చారు. అతను నీవు రాలేదేమని అడగనుకూడ అడిగాడు. విడిదింట్లో దించివచ్చాను. వెళ్ళికనపడవోయ్! వెళ్ళు" అన్నారు.

నాకేంచేయాలో, ఏం మాట్లాడాలో తోచ లేదు. వారి కేమని సమాధానం చెప్పాలో తట్టలేదు. ఈ విషయమంతా వారికిచెప్తే నాకే నగుబాట్లపని. సరే విడిదికి వెళ్దాం అనుకున్నాను....అయినా ఈ జిడ్డు ముఖంతోనా. ముఖం కడుక్కుందామన్నా తువ్వాలు, సబ్బూలేదు. నీ వూర్నించయినా వచ్చే ట్లయితే ఆ సరంజామా అంతా వెంట తెచ్చుకొని వుందును. వూళ్లోనేగదా అని ఏమీ తెచ్చుకోలేదు. ఎవర్నయినా అడుగుదామనుకుంటే అంతా హడా వుడిగా వున్నారు. అనుకుంటుండేసరికి ఒకపిల్లవా డొచ్చి, "బావా! ఇదిగో తువ్వాలూ, సబ్బూ. ముఖం కడుక్కోవాలనుకుంటే తీసుకో" అన్నాడు. వాడు కాబోయే మా శ్రీమతికి తమ్ముడులెండి. సరే.... ఏం చేస్తాం.....సబ్బు తీసుకొని ముఖం కడుక్కోటానికి బయలుదేరాను.

మా అత్తయ్య అప్పటికే అరుబయట కూర్చొని వున్నది.

నేను బాత్ రూంలోనుంచి ముఖం కడుక్కొని బయటకు వచ్చేసరికి (మా కాబోయే) శ్రీమతి నాకు ఎదురుగా వస్తోంది. నన్ను చూచి మరొకసారి ఫక్కుమని నవ్వింది.


## డాక్టర్ వృత్తి చేయండి!



ఇంటిలో విరామ కాలంలో పోస్టల్ ట్యూషన్ ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి.

ప్రాస్పెక్టస్ ఉచితం. వెంటనే వ్రాయండి.

NDIAN HOMOEOPATHIC COLLEGE
(APM), JULLUNDUR CITY

## ఎలెక్ట్రిక్ & రేడియో గైడ్

ఇంటిలోనే ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి కోర్సు రేడియో రిపేరింగ్ రేడియోమెకానిజం, ఇండ్ల వైరింగ్ నేర్చుకోండి. ఇంటిలోనే రు. 50 లకు ట్రాన్సిస్టర్ రేడియో తయారుచేయటం నేర్చుకోండి. ఎలెక్ట్రిక్ & రేడియో పనులకు ఉత్తమగైడ్. (400 చిత్రపటములు) ధర రు. 8. వి పి పి చార్జి రు. 2.

**14 భాషల మాస్టర్ !**

ఉపాధ్యాయుల సహాయము లేక ఇంటిలోనే చైనీస్, జపనీస్, అరబ్బీ, ఫ్రెంచి, రష్యన్ మొ॥ భాషలను నేర్చుకోండి. 14 భాషలు ధర రు. 6/- V.P.P. చార్జి రు 2. డ్రాయింగ్, పెయింటింగ్ రు 5-50. మోటార్‌మెకానిక్‌టీచర్ రు. 5-50. V.P.P. చార్జి రు. 1-50 అదనం.

Tagore Vigyan Mandir (A. 8)
Halka No. 13, ALIGARH




మీరు సేవించేయెడల మీ దగ్గు త్వరితంగా పోవును

పెప్సను చప్పరించి, నొప్పిని నివారించే తర్వాత పరుపునట్టి అందరి శమనకర ఆవిరులను ఆస్వాదించండి, అవి గొంతు నొప్పి, రొమ్ము పడిశెము, దగ్గు లేక జలుబులను గలిగించే క్రిములను చంపును. పెప్స రక్తము నివారణను గలిగించి క్రిములను నిర్మూలించును.



ఇందులో హానికర ఓషధులు లేవు పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును.

రొమ్ము పడిశెములు గొంతు నొప్పి, వడిశెము, అధికకఫము జలుబులు దగ్గులను త్వరితంగా నివారించును

మందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి

పి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

EPY-55-TE

సోల్ ఏజంట్లు : దాదా & కంపెనీ
86, నైనప్పనాయక వీధి, మద్రాసు-1

